కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో మొక్కుబడిగా 'ప్రజావాణి'

- జడ్జీకి ఫిర్యాదు చేసినా ఫలితం లేదు.. అలాంటప్పుడు ప్రజావాణి ఎందుకు..?
- ప్రశ్నిస్తున్న ఫిర్యాదుదారులు

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్ ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జడ్జీ అపూర్వ చౌహాన్

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 22 : కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణి మొక్కుబడిగా మారిందని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జడ్జీగా ఐఏఎస్ ఆఫీసర్ బాధ్యతలు చేపట్టిన ప్రజావాణి ఫిర్యాదులపై సంబంధిత అధికారుల తీరులో మార్పు కనిపించడంలేదని వాపోతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోని రాగానే...ప్రజాపాలన అంటూ... ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే వెంటనే సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వంలోని మంత్రులు.. అధికారులు జోరుగా ప్రకటనలు చేశారు. దీంతో జీహెచ్ఎంసీ పరిధిలోని ఆయా సర్కిళ్ల పరిధిలో సోమవారం నిర్వహించే ప్రజావాణిలో ప్రజా సమస్యలపై ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు పలు ఫిర్యాదులు చేశారు. కానీ.. అధికారుల నుంచి స్పందన ఉండదు.. సమస్యలు పరిష్కారం కాలేదు. జోనల్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో జడ్జీతో పాటు ఆయా విభాగాల పెద్దసార్లు ఉంటారని... ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తారన్న ఆశతో దూర ప్రాంతాల నుంచి వచ్చి ఫిర్యాదులు చేస్తున్న వారికి నిరాశే ఎదురవుతుంది. సమస్యలు పరిష్కరించాలని వచ్చిన ఫిర్యాదులను మళ్లీ ఆయా సర్కిళ్లకు పంపడంతో సమస్య మళ్లీ మొదటికి వస్తుందని ఆర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులపై స్పందించప్పుడు స్వీకరించడం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

తూతూ మంత్రంగా ప్రజావాణి...

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జడ్జీతో పాటు పలువురు అధికారులు ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. వారిలో కొందరిని పలు కరిస్తే.. ప్రజావాణి తూతూ మంత్రంగా సాగుతుందని, ఫిర్యాదు చేసినా లాభం లేదని వాపోతుండం గమనార్హం. మూసాపేటలోని కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని ఓ కాలనీ అసోసియేషన్ సభ్యు లు, కాలనీలో అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని, అడ్డుకోవాలని సర్కిల్, జోన ల్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆఫీస్‌లో ఫిర్యాదులు చేసినా చర్యలతో సరిపెడుతున్నారని వాపోయారు.

కూకట్‌పల్లి జోన్‌లో.. 22 ఫిర్యాదులు..

కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 22 ఫిర్యాదులు వచ్చినట్లు ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. జోన్ పరిధిలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి 16,ఇంజినీరింగ్ విభాగానికి 6 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈ ఫిర్యాదులను ఆయా విభాగాల అధికారులకు పంపించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూసాపేట సర్కిల్ కార్యాలయంలో రెండు ఫిర్యాదులు, కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో ఒక ఫిర్యాదు వచ్చిందని డీసీలు రమేశ్, కృష్ణయ్య తెలిపారు.

చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే

రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మువ్వ విజయ్‌బాబును కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సోమవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

– మియాపూర్, జూలై 22

శేరిలింగంపల్లి జలమండలి జీఎంగా బ్రిజేశ్

శేరిలింగంపల్లి డివిజన్ జలమండలి జీఎంగా బ్రిజేశ్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు పనిచేసిన జీఎం రాజశేఖర్ గోదావరి ట్రాన్స్‌మిషన్ డివిజన్‌కు బదిలీపై వెళ్లగా, అక్కడ విధులు నిర్వహిస్తున్న బ్రిజేశ్ సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ జలమండలి జీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బ్రిజేశ్‌కు శాలువాకప్పి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు.

– మాదాపూర్, జూలై 22

చందానగర్ ఏసీపీ బదిలీ

మియాపూర్, జూలై 22 : శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని చందానగర్ సర్కిల్ పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ రాజ్‌కుమార్ బదిలీ అయ్యారు. జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆయనను జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయానికి అటాచ్ చేశారు. కాగా రాజ్‌కుమార్ స్థానంలో శేరిలింగంపల్లి సర్కిల్ ఏసీపీ మెహ్రాకు అదనపు బాధ్యతలను అప్పగించారు. అయితే వారం రోజులలో సాధారణ బదిలీలు జరగనుండగా.. ఇంతలోనే ఏసీపీ రాజ్‌కుమార్‌ను అటాచ్ చేయటం చర్చనీయాంశంగా మారింది.

దుండిగల్ సీఐగా సతీశ్

దుండిగల్ పోలీస్‌స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సతీశ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఎస్ఐలు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. ఇక్కడ పని చేసిన సీఐ శంకరయ్య బదిలీపై ఇటీవల సైబర్‌క్రైమ్‌కు వెళ్లగా ఈ స్థానంలో క్యాట్ నుంచి సతీశ్ బాధ్యతలు చేపట్టారు. –దుండిగల్, జూలై 22

కూకట్‌పల్లి డీఎంగా హరి

బాలానగర్, జూలై 22 : కూకట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌గా డి.హరి సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన ఇషాక్ బిన్ మహ్మద్ మెదక్ కార్గోకు బదిలీ అయ్యారు. కాగా దిల్‌సుఖ్‌నగర్ డిపో మేనేజర్‌గా పని చేస్తున్న డి.హరి కూకట్‌పల్లి డీఎంగా సోమవారం బదిలీపై ఇక్కడకు వచ్చారు.

వృద్ధుడి అదృశ్యం


భద్రయ్య(ఫైల్)

జగద్గిరిగుట్ట, జూలై 22: ఇంటి నుంచి వెళ్లిన ఓ వృద్ధుడు తిరిగిరాని ఘటన జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ క్రాంతికుమార్ వివరాలమేరకు జగద్గిరిగనగర్‌లో నివాసముండే రవికుమార్ ఆర్టీసీ ఉద్యోగి. అతని తండ్రి భద్రయ్య (75) అనారోగ్యంతోపాటు మానసిక సమస్యలతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 21న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అతడి కోసం గాలించినా ఆచూకీ దొరకలేదు. దీంతో రవికుమార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సోమవారం కేసు నమోదు చేశారు.

ఇంటి నుండి బయటకు వెళ్లిన వ్యక్తి..


మురళి(ఫైల్)

కుత్బుల్లాపూర్, జూలై 22 : అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తి ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పోలీసులు, బాధితులు తెలిపిన ప్రకారం.. జీడిమెట్ల విలేజ్ ప్రాంతానికి చెందిన బేకు మురళి(46) గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయితే ఈనెల 19న ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువులకు ఆరా తీసినా ఫలితంలేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో బాధితుడి భార్య భ్రమరాంబిక ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు రవీందర్ రెడ్డి గుండెకు శస్త్ర చికిత్స జరుగగా.. సోమవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు, బీఆర్ఎస్ పార్టీ నేత కంచనపల్లి నాగరాజు తదితరులు ఉన్నారు. – కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 22

ముదిరాజ్‌ల డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

ముదిరాజ్‌ల డిమాండ్లను చట్టసభలో చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా కృషి చేయాలని కోరుతూ సోమవారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజులకు వేర్వేరుగా కలిసి వినతిపత్రాలను అందజేశారు. వెయ్యి కోట్లతో ముదిరాజ్ కో–ఆపరేటివ్ సొసైటీని ఏర్పాటు చేసి 75 శాతం సబ్సిడీతో సంక్షేమ పథకాలు అందివ్వాలని, చెరువులను, కుంటలపై మత్స్య సంపదపై ఆధారపడి జీవిస్తున్న బెస్త, గంగపుత్ర, ముదిరాజ్, గూండ్ల కులస్తులకు హక్కులను కల్పించాలని, ఆరువేలకు పైచిలుకు ఉన్న సొసైటీలకు 100 శాతం చేపల పంపిణీ చేయాలని, ఉన్న నిబంధనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చినంగి వెంకటేశ్, నిజాంపేట్ కార్పొరేట్ కాసాని సుధాకర్, బాచుపల్లి మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, చినంగి మల్లేశ్, ఉప్పరి కృష్ణ, పిట్ల సత్యనారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్/దుండిగల్,జూలై 22

భూదేవిహిల్స్ ఆక్రమణల తొలగింపుతో ఉద్రిక్తం

జేసీబీతో బేస్‌మెంట్ తొలగిస్తున్న అధికారులు

జగద్గిరిగుట్ట, జూలై 22 : జగద్గిరిగుట్ట డివిజన్ భూదేవిహిల్స్ సమీపంలో ఆక్రమణల తొలంగింపు ఉద్రిక్తతకు దారితీసింది. ఎన్‌ఫోర్స్, టౌన్‌ప్లానింగ్ సిబ్బంది కూల్చివేతల కోసం సోమవారం చేరుకోగా, స్థల లావాదావీల్లో ఉన్న కొందరు అడ్డుకునేందుకు ప్రయత్నించారు. కొంతకాలంగా భూదేవిహిల్స్ ప్రాంతంలోని భూమిపై వివాదం కొనసాగుతోంది. పరికి చెరువు పూడ్చడం, స్థలాల విక్రయాలు, కట్టడాలపై అధికారులకు ఫిర్యాదులందాయి. భూదేవిహిల్స్‌నుంచి పరికిచెరువు పక్కన ఉన్న శ్మశానం వరకు ప్రైవేటు వ్యక్తులు రోడ్డు నిర్మాణానికి ప్రయత్నించగా.. మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్, క్రాంగ్రెస్ నేతలు అడ్డుకుని ఫిర్యాదు చేశారు. దీంతో ఇటీవల జీహెచ్ఎంసీ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కమిషనర్ రంగనాథ్ పరిశీలన చేపట్టారు. చెరువు సమీపంలో ఆక్రమణలు, అక్రమకట్టడాల తొలగిపునకు ఆదేశించారు. దీంతో యంత్రాలతో వచ్చిన అధికారులు చెరువు సమీపంలో కట్టడాలను తొలగించేందుకు చర్యలు మొదలు పెట్టారు. ఇది చెరువు ప్రాంతం కాదనీ కూల్చివేయవద్దని పలువురు అడ్డుకునే ప్రయత్నం చేశారు. సరిహద్దులు గుర్తించేలా బోర్డులు, హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని వాదించారు. స్థలాలు కొనుగోలు, అమ్మకాలు చేసినవారితోపాటు జనం గుమికూడటంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో అధికారులు రెండు బేస్‌మెంట్లు జేసీబీతో పాక్షికంగా తొలగించి వెనుదిరిగారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు సంగీత, చందు విజిలెన్స్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌సీయూను సందర్శించిన సౌత్ ఆఫ్రికా బృందం

భారత్–ఆఫ్రికాల మధ్య చిరుధాన్యాల ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు సత్సంబంధాలను కొనసాగించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్‌సీయూ)వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ బీజే రావు అన్నారు. సోమవారం గచ్చిబౌలిలోని హెచ్‌సీయూను సౌత్ ఆఫ్రికా డర్బన్‌లోని వాజులు–నాటల్ యూనివర్సిటీ సైన్స్ అండ్ ఇన్నోవేషన్–నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్(డీఎస్ఐ–ఎన్ఆర్ఎఫ్) సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఇండిజీనియస్ నాలెడ్జ్ సిస్టమ్స్(సీఐకేఎస్) విభాగం అధ్యాపక బృందం సందర్శించింది. ఇరు దేశాల మధ్య చిరు ధాన్యాల ఉత్పత్తిని పెంపొందించేందుకు సత్సంబంధాలను కొనసాగించేలా చర్యలు తీసుకోనున్నట్లు ప్రొ.బీజే రావు తెలిపారు. సౌత్ ఆఫ్రికా నుంచి విచ్చేసిన బృందంలో ప్రొ. వివియన్ ఓజోంగ్, ప్రొ. హసన్ కయా, ప్రొ. యోనహ్ సెలెటీ, డాక్టర్ మయశ్రీ చినసామీ, తేజ్ మొథిబెలు ఉన్నారు. – కొండాపూర్, జూలై 22

అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలి: జడ్జీ

పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్యం ఇతర విభాగాలతో జడ్జీ ఉపేందర్‌రెడ్డి సమీక్ష సమావేశం

మియాపూర్,జూలై 22: అక్రమ నిర్మాణాల విషయంలో పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు కఠినంగా వ్యవహరించాలని శేరిలింగంపల్లి జడ్జీ ఉపేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అనుమతులు లేకుండా చేపట్టే నిర్మాణాలను పూర్తిగా నేలమట్టం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణ ప్రణాళికా విభాగం, పారిశుద్ధ్యం, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ సహా పలు విభాగాలతో జడ్జీ ఉపేందర్‌రెడ్డి సోమవారం తన ఛాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జీ మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యల నిమిత్తం సర్కిల్‌కు ఒకటి చొప్పున బృందాన్ని నియమిస్తున్నట్లు, వాటిపై పర్యవేక్షణ చర్యలకు సదరు బృందాలే పూర్తి బాధ్యులన్నారు. చెత్త, వ్యర్థాలను వెంట వెంటనే తొలగించాలని అధికారులను జడ్జీ ఆదేశించారు. సినిమా హాల్స్, మాల్స్‌లో పార్కింగ్ ఫీజు వసూలుపై అధికారులు పర్యవేక్షణ చేపట్టాలని, నిబంధనలను పాటించని యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీసీలు రజనీకాంత్‌రెడ్డి, వంశీకృష్ణ, సీపీ మల్లిఖార్జున్, ఏసీపీలు, వైద్యాధికారులు, ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ విభాగం సహా ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

– శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో 'ప్రజావాణి' సోమవారం కొనసాగింది. జడ్జీ ఉపేందర్‌రెడ్డి పలు శాఖల అధికారులతో అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై వినతులను స్వీకరించారు.

డ్రైనేజీ సమస్యల నివారించడానికి కృషి

వర్షాకాలంలో ఏర్పడుతున్న డ్రైనేజీ సమస్యలను నివారించడానికి నూతన డ్రైనేజీ లైన్‌ను వేస్తున్నట్లు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో నూతన డ్రైనేజీ లైన్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో డ్రైనేజీ సమస్యలు తలెత్తరాదనే ఉద్దేశంతో నూతన పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఈ పనులను జాప్యం చేయకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సురేందర్ యాదవ్, ఎన్వీ రత్నం, మహేశ్ తదితరులు పాల్గొన్నారు. – బాలానగర్, జూలై 22

డివిజన్ అభివృద్ధికి తోడ్పాటునందించాలి

కూకట్‌పల్లి జడ్జీకివినతి పత్రం ఇస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు

మియాపూర్, జూలై 22: వివేకానంద నగర్ డివిజన్ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కార్పొరేటర్ మాధవరం రోజాదేవిరంగారావు కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కోరారు. సోమవారం జోనల్ కార్యాలయంలో జడ్జీని కలిసి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోజాదేవి మాట్లాడుతూ.. డివిజన్‌లోని పలు కాలనీల్లో నూతనంగా సీసీ రహదారుల నిర్మాణం, సెంట్రల్ మీడియం ఏర్పాటు, వినాయక పార్కు, ఏఎస్‌రాజునగర్‌లోని కమ్యూనిటీహాల్‌లో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయాలని కోరారు. తగు నిధులు మంజూరు చేసి మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అభ్యర్థించారు. మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఉన్నారు.

– కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ సోమవారం ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కూకట్‌పల్లి పార్ట్, వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్ కాలనీ డివిజన్‌ల అభివృద్ధికి తగు ప్రణాళికలను రూపొందించాలని జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు.

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సమస్యలు పరిష్కరించాలి

బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ శ్రీవైష్ణవ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాండూరి నరేంద్రాచార్య తెలిపారు. సోమవారం అఖిల భారత బ్రాహ్మణ అర్చక సేవా సమాఖ్య అధ్యక్షుడు రాహుల్ దేశ్‌పాండేతో కలిసి సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాస్‌ను కలిసి బ్రాహ్మణులు పడుతున్న ఇబ్బందులను వినతిపత్రం ద్వారా అందించినట్లు ఆయన పేర్కొన్నారు. దేవాలయంలో ఖాళీగా ఉన్న అర్చక వేద పండితుల పోస్టు వెంటనే భర్తీ చేయాలని, అర్చకులపై అధికారుల అరాచకాలను నియంత్రించాలని కోరారు. అర్చకులకు నెలసరి వేతనాలు చెల్లించేలా చూడాలని, పాలకమండలిలో తమ సంస్థ తరపున ఒకరిని సభ్యుడిగా అవకాశం కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

– బాలానగర్, జూలై 22

జేపీఎల్ షురూ..

హైదరాబాద్, ఆట ప్రతినిధి : కేఎస్‌జీ జర్నలిస్టు ప్రీమియర్ లీగ్(జేపీఎల్) సీజన్–1 పోటీలు సోమవారం అట్టహాసంగా మొదలయ్యాయి. ఆరాంఘర్‌లోని విజయానంద్ గ్రౌండ్స్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో 10 టీవీపై టీవీ9 ఎనిమిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌కు దిగిన 10టీవీ 15 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి గాను 116 పరుగులు చేసింది. ఆ తర్వాత లక్ష్య ఛేదనలో టీవీ9 రెండు వికెట్లు కోల్పోయి విజయాన్నందుకుంది. కెప్టెన్ సాయికిశోర్(69) 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు. ఈ మ్యాచ్‌కు త్రుక్ష ఫుడ్స్ ఎండీ భరత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో ఎన్ టీవీ 58 పరుగులతో సాక్షి టీవీపై ఘన విజయం సాధించింది.

జింఖానాలో డ్రెస్సింగ్‌రూమ్ ఆధునీకరణ

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ) సికింద్రాబాద్ జింఖానా క్రికెట్ స్టేడియంలో మహిళల డ్రెస్సింగ్‌రూమ్‌ను పూర్తిగా ఆధునీకరించారు. మహిళా క్రికెటర్ల సౌకర్యార్థం డ్రెస్సింగ్‌రూమ్‌తో పాటు దానికి అనుబంధంగా ఉన్న ఎనిమిది ఛేంజింగ్ రూమ్స్‌కు మరమ్మతులు చేశారు. వీటిని హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు, కౌన్సిలర్ సునీల్ అగర్వాల్, హెచ్‌సీఏ సీనియర్ మెంబర్ ఆగమ్‌రావు, అకాడమీ డైరెక్టర్ విజయ్‌మోహన్ ప్రారంభించారు.



సూక్ష్మ పరిశ్రమల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..

టీజీఐఐసీ లిమిటెడ్ చైర్‌పర్సన్ నిర్మల

కుత్బుల్లాపూర్, జూలై 22: కార్మికుల వేతనాలను తీర్చలేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న సూక్ష్మ పరిశ్రమలకు సబ్సిడీ అందించి సాయం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని టీజీఐఐసీ లిమిటెడ్ చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డి అన్నారు. సోమవారం జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని జీడిమెట్ల ఇండస్ట్రీస్ అసోషియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలను చేపట్టిన చైర్‌పర్సన్ నిర్మలాజగ్గారెడ్డిని హెచ్‌ఆర్‌డీ సెంటర్‌లో సన్మానించారు. పరిశ్రమల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టీజీఐఐసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పవన్‌కుమార్, జోనల్ మేనేజర్ ఎం.అనురాధ, స్టాఫ్ పి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, జేఏఏ అధ్యక్షుడు కె.సాయికిశోర్, ప్రధా న కార్యదర్శి ఆర్.సదాశివరెడ్డి, చైర్మన్, కమిషనర్ నజీరా అహ్మద్,గాంధీనగర్, బాలానగర్, దూలపల్లి పరిశ్రమల నిర్వాహకులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉంటా..

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 22: కార్మికులకు అండగా ఉంటానని, కార్మికుల హక్కుల కోసం పోరాడుతానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. సికింద్రాబాద్ హెచ్‌పీ రోడ్డులోని ఆనంద్ ఫుడ్ క్రాఫ్ట్స్ కంపెనీలో సామ్యూల్ అనే కార్మికుడు పనిచేసి మానేశాడు. అతడికి గ్రాడ్యుటీ లక్ష రూపాయలు రావాల్సి ఉండగా, కంపెనీ ఇవ్వలేదు. బాధితుడు రవిసింగ్‌ను కలువగా..యాజమాన్యంతో మాట్లాడి ఇప్పించాడు. అనిల్, సుదర్శన్,జగన్, కిరణ్ తదితరులు ఉన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

దుండిగల్,జూలై22 : పేకాట శిబిరంపై బాచుపల్లి పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్ఐ సత్యనారాయణ తెలిపిన ప్రకారం.. నిజాంపేట్–బాచుపల్లి ప్రధాన రోడ్డులోని హెచ్‌పీ పెట్రోల్‌బంక్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలోని రియల్ ఎస్టేట్ కార్యాలయంలో కొంత కాలంగా పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఎస్ఐ కానిస్టేబుల్ అశోక్, హోంగార్డు వీరారెడ్డితో కలిసి ఆదివారం రాత్రి సదరు పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో మూడుముక్కలాట ఆడుతున్న నిజాంపేట్‌లోని వెంకటసాయి హోమ్స్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కోటపాటి రమేశ్ (52), నిజాంపేట్‌లోని గోకుల్ అపార్ట్‌మెంట్‌కు చెందిన వ్యాపారి రావి శ్రీనివాసరావు(52), బండారి లేఅవుట్‌లోని అనంత రెసిడెన్సీకి చెందిన వ్యాపారి సిబ్బని కిశోర్ (36), ఆద్య అపార్ట్‌మెంట్స్‌కు సబ్బని కిరణ్ (30),వెంకటసాయి గోల్డెన్ ఎవెన్యూస్‌కు చెందిన ఆర్కిటెక్టర్ కేశవప్ప దుర్గరాజశేఖర్ (46),వెంకటసాయి హోమ్స్‌కు చెందిన వ్యాపారి కల్లూరి ధర్మారావు(52),సాయినగర్, గోతిక్‌ఫైడ్ నివాసి వసంతం విజయ్‌భాస్కర్(50)ను పట్టుకున్నారు. వీరినుంచి రెండు సెట్ల పేకముక్కలు,7సెల్‌ఫోన్, రూ.12,320 నగదు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. అనంతరం రిమాండ్‌కు తరలించారు.

ముగ్గురి అరెస్టు.. హాషీష్ ఆయిల్ స్వాధీనం

మియాపూర్, జూలై 22:మియాపూర్ ఠాణా పరిధిలో సోమవారం హాషీష్ ఆయిల్ విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనుంచి రెండు కిలోల హాషీష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ దుర్గా రామలింగ ప్రసాద్ కథనం ప్రకారం.. మియాపూర్ మెట్రోస్టేషన్ సమీపంలో హాషీష్ ఆయిల్‌ను విక్రయించేందుకు ముగ్గురు ప్రయత్నిస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. ఆ ప్రాంతంపై నిఘాపెట్టి, దాడి చేశారు. గోబింద బారుదీ, జగన్నాథ్ ఖర, లలిత్ బారుదీని అదుపులోకి తీసుకొని ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బీసీ డిక్లరేషన్ అమలు చేసి నిరూపించుకోవాలి

ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దబుద్దుల సతీశ్‌సాగర్

కుత్బుల్లాపూర్,జూలై 22 : కాంగ్రెస్ పార్టీ గడిచిన అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో అధికారంలోకి రాగానే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటిస్తామని ప్రగల్బాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి దానిని అమలు చేసి తమ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దబుద్దుల సతీశ్‌సాగర్, బీజేపీ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్ డిమాండ్ చేశారు. సోమవారం దుండిగల్ తహసీల్దార్ కార్యాలయం ముందు ఆ పార్టీ నేతలు నిరసన వ్యక్తం చేసి అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధికోసం బీసీ డిక్లరేషన్ పేరిట బీసీలను మోసం చేసిందన్నారు. బీజేపీ ఓబీసీ రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు, జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, కోశాధికారి కృష్ణారెడ్డి, నాయకులు శంకర్‌నాయక్, దుర్గా అశోక్, చక్రధర్,అట్లూరి రమేశ్, ఎ.మల్లేశ్,జనార్దన్‌రెడ్డి, నరసింహచారి, అశోక్, జగదీశ్, మల్లిఖార్జున్‌రావు, అనీశ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ కమిటీ ఎన్నిక

కుత్బుల్లాపూర్,జూలై22 : కుత్బుల్లాపూర్ సర్కిల్ శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో యూనియన్ అధ్యక్షుడిగా చిట్యాల శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా రస్థాపురం రవీందర్, కోశాధికారిగా బాపుగారి రవికుమార్, రంగారెడ్డినగర్ డివిజన్ అధ్యక్షులు వి.గణేశ్, సుభాష్‌నగర్ డివిజన్ అధ్యక్షులుగా టి.మల్లేశ్, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షులుగా కె.కుమార్, జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులుగా ఎం.జార్జ్‌లతోపాటు కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు శానిటేషన్ విభాగం అధికారి డా.భార్గవ్‌ప్రసాద్ అభినందించారు.

ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

కుత్బుల్లాపూర్, జూలై 22: కుత్బుల్లాపూర్–గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో 14 సమస్యలపై ఫిర్యాదులు అందాయని జంట డీసీలు మల్లారెడ్డి, నర్సింహ తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలి

అల్లాపూర్, జూలై 22: కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటిప్పుడు తరలించాలని కార్పొరేటర్ సబీహాబేగం శానిటేషన్ విభాగం అధికారులను ఆదేశించారు. సోమవారం డివిజన్ పరిధిలోని సర్వే నంబర్–18 పద్మావతినగర్ ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్ కుప్పలు తిప్పలుగా పేరుకుపోయిన చెత్తను చూసి శానిటేషన్ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాకాలం కావడంతో అంటువ్యాధులు కాచుకుని కూర్చుకున్నాయని, మరో వైపు కాలనీల్లో చెత్త పేరుకుపోవడంతో ప్రజలు ఈగలు, దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులబారినపడే ప్రమాదం ఉందన్నారు.

శానిటేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న కార్పొరేటర్ సబీహాబేగం

నంబర్ ప్లేట్‌లు లేని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు

దుండిగల్, జూలై 22 : నంబర్‌ప్లేట్‌లు లేని, అసంపూర్ణంగా కనిపించే నంబర్‌ప్లేట్ కల్గిన వాహనాలపై జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు సంబంధించి సోమవారం షాపూర్‌నగర్, సూరారం చౌరస్తాల వద్ద ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మొత్తమే నంబర్‌ప్లేట్ లేని వాహనాలతోపాటు అసంపూర్తిగా, నంబర్‌ప్లేట్ ఉన్నప్పటికీ అందులో ఒకటి, రెండు నంబర్లను కనికనిపించకుండా చేసిన వాహనాలను గుర్తించారు. వాటికి చలానా విధించడంతోపాటు సరైన రీతిలో ఉన్న నంబర్‌ప్లేట్‌లను ఫిక్స్ చేయించారు. ఇలా నంబర్‌ప్లేట్‌లు లేకుండా నడపడం, కొన్ని నంబర్లను తొలగించడం చట్టరీత్యా నేరమని, అటువంటి వాహనదారులపై చర్యలు తప్పవని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

కొండాపూర్/కుత్బుల్లాపూర్, జూలై 22: తడి, పొడి చెత్తలను వేర్వేరుగా వేయడంతోపాటు బహిరంగ చెత్త పారవేతలకు స్వస్తి పలకాలంటూ సోమవారం మాదాపూర్‌లో శేరిలింగంపల్లి సర్కిల్–20 శానిటేషన్ అధికారులు, సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సర్కిల్ ఏఎంఓహెచ్ డాక్టర్ నగేశ్ సిబ్బందితో కలిసి పాల్గొని మాదాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో పాటు పలు కమర్షియల్ నిర్వాహకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఎఫ్ఏలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

– కుత్బుల్లాపూర్ : సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు, చిన్నపిల్లలు అప్రమత్తంగా ఉండాలని సోమవారం కుత్బుల్లాపూర్ విలేజ్ సత్‌గ్యాన్ హైస్కూల్లో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లయన్ చింతల మల్లేశం, కుత్బుల్లాపూర్ ఎంటమాలజీ విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

My client W. Santhosh Kumar, S/o. W. Nageshwar Rao, Age: 42 years, Occ:Business, R/o. H.No. 1-32-197, Green Fields Colony, Kanajiguda, Alwal, Secunderabad-500010 had entered into Agreement of Sale in respect of House bearing no. 10-7-176 admeasuring 481 square yards situated at Shiva Shanker Nagar, Fathenagar, Circle-23, Moosapet, GHMC Kukatpally, Medchal-Malkajgiri District and its boundaries are: North: 16 feet wide Road, South: Small Lane, East: Residential House, West: IGpuram to Balnagar Road from its lawful owners 1) Ch. Tara Jyothi, W/o. Ch. Rajesh and ii) R. Ashwini, W/o. R.Ramesh both are R/o. Balnagar, Medchal- Malkajgiri District and the registration is going to be commenced within few days. if any general public/legal heirs/persons having rights/interests/claims and any other objections in respect of above property may put forth objections in written format through valid documents to my contact no. 8019226986, 8008001448 and I consider the same if found any genuine objections/claims.

Sd/- G. DHANA LAXMI,
Advocates
Office at Plot No. 9/A, Aditya Bank Colony, Sadar Bazar, Bollaram. Secunderabad-500010
Cell No. 8019226986

IN THE COURT OF THE HON'BLE II ADDL. DISTRICT JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S. No. 147 OF 2023

BETWEEN:
Yerukala @ Kemsaram Gopal ....Plaintiff
AND
Latif Unnisa Begum & Others ....Defendants

To,
Defendant No. 3:
Regalla Vijaya Reddy, W/o. Regalla Nagi Reddy, Aged about 56 years, Occ: House wife, R/o. H.No.48-501/1, Plot No.201, Sri Sai Nilayam Ganesh Nagar, Chintal, Hyderabad, Telangana State -500054.

NOTICE

Please take notice that the above said O.S.No.147 of 2023 is filed against you and others on the file of Hon'ble II Addl. District Judge Court, Medchal-Malkajgiri District, at Medchal, the above-said suit is posted to 30.08.2024 fory our appearance; make it convenient to appear on the said date at 10:30 am either in person or through your counsel, failing which the matter will be decided in your absence.

// BY ORDER OF THE COURT //
M/s. BURMA CHAKRAPANI JANUMPALLY HARINATH, Advocate
Flat No. G1, Sai Datta Apartments, Central Park, Kompally Municipality, Medchal-Malkajgiri Dist-500100,
Cell: 9848068958